ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం | 16 | మే | 2025 | పేజీలు: 3




## నూతనంగా నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ పనులు పరిశీలించిన పోచారం

2



### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్

**రామారెడ్డి మే 15 (ప్రజా జ్యోతి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.అడ్లూర్ ఎల్లారెడ్డి పరిధి లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అయిన అడ్లూర్ ఎల్లారెడ్డి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేయడం జరిగింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గల నిర్వాహకులతో అక్కడ ఉన్న రైతులతో కేంద్రం లో గల వరి ధాన్యం తూకం గురించి వాకబు చేసినారు. రైతులకు ఇబ్బంది కలగకుండా మ్యాచర్ వచ్చిన వరి ధాన్యమును వెంట వెంటనే తూకం చేయాలని పిపిసి ఇన్చార్జిలకు సూచించినారు.అకాల వర్షాలు అనుకోకుండా వస్తున్నందున ధాన్యాన్ని తొందరగా తూకం చేసి రైస్ మిల్లుకు వెంటనే పంపాలని, అలాగే రైతులను ముందుగానే అప్రమత్తం చేసి వారి వరి ధాన్యం కుప్పలను అకాల వర్షం నుండి కాపాడుకొనుటకు టార్పాలిన్స్ కప్పుకొనే విధముగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తూకం చేసిన బస్తాలను సొసైటీ నిర్వాహకులు వర్షాల భారీ నుండి భద్రపరచుకోవాలని తెలియజేశారు.అలాగే త్వరితగతిన ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు చేసి వారి వారి అకౌంట్లో తొందరగా డబ్బులు జమ అయ్యే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు, జిల్లా సహకార అధికారి రామమోహన్ , డిఎం, డి సి ఎస్ ఓ, డిటిసిఎస్, సంఘ అధ్యక్షులు సదాశివరెడ్డి, మానిటరింగ్ అధికారి యు. సాయిలు, ఏఈవో కళ్యాణి, రైతులు, కార్యదర్శి బైరయ్య, సిబ్బంది నవీన్, గంగరాజు, లింగమూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు మడమ తిప్పదు

# పేదల పక్షపాతి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 15.** హత్ సే హత్ జోడో పాద యాత్ర లో భాగంగా 18-3-2023 రోజున కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అకాల వర్షాల వల్ల ఇల్లు కూలిపోయిన దళితులు బిక్కునూరు లక్ష్మి.చిట్యాల రాజమణి. ఇల్లు చూసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీకు ఇల్లు కట్టిస్తానని మాట ఇచ్చి. ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది ఈరోజు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇందిరమ్మ ఇల్లు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం. కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది. పాదయాత్రలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కాగానే జనవరిలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. కానీ ఎన్నికల కోడ్ కారణంగా ఈరోజు వారి ఇంటి పనులు ప్రారంభిస్తున్నము. రాష్ట్రవ్యాప్తంగా ..మిగతా 2లో

### కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్ పనులకు ప్రభుత్వం

# 23.15 కోట్ల నిధులు మంజూరు

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 15. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఇర్రిగేషన్ సీఈఓ శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఈ ఈ మల్లేష్ లు కలిసి భూసేకరణ పనులపై కలెక్టర్ తో చర్చించారు. కెనాల్ పనులకు 316 ఎకరాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా 97 ఎకరాలు అవార్డ్ స్టేజీ లో ఉన్నందున రైతులకు చెల్లింపులు చేయుటకు కలెక్టర్ ను ఇంజనీరింగ్ అధికారులు కోరారు. సబ్ డివిజన్ రికార్డు స్టేజిలో 203 ఎకరాలు ఉన్నందున అట్టి దానిని అవార్డు స్టేజీ కి తీసుకువెళ్ళడానికి ఆర్డీఓ కు సూచిస్తూ భూ సేకరణ పనులు త్వరగా చేసే విధంగా కలెక్టర్ ఆదేశించారు.

### రైతుల నుండి ధాన్యాన్ని

# తొందరగా సేకరించాలని కలెక్టర్ ఆదేశం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మే 15:** 2024-25 రబీ సీజన్లో కామారెడ్డి జిల్లాలో 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మొత్తం రూ.735 కోట్ల విలువైన ధాన్యాన్ని 58,655 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానంలో ఉందన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందన్నారు. గతేడాది కంటే ఈసారి కొనుగోలు 40 శాతం అధికమైందని వివరించారు.





## నూతనంగా నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ పనులు పరిశీలించిన పోచారం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే15.** గురువారం వర్ని మండల్ సిద్దాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి పాల్గొన్న ఇరిగేషన్ అధికారులు %జజు% శ్రీనివాస్ , %బాజ% రాజశేఖర్ , వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సిద్దాపూర్ రిజర్వాయర్ రూ. 258 కోట్ల రూపాయల వ్యయంతో, ఒక టీఎంసీ కేపసిటీ తో నిర్మిస్తున్నాం, నిర్మాణ పనులు త్వరితంగా పూర్తి కావాలి నాలుగు ఆనకట్టల నిర్మాణ పనులను మరింత వేగంగా జరిపించాలని ఎక్కువ యంత్రాలను తెప్పించి మరింత వేగంగా రాత్రింబవళ్లు పనులు చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పనులు వేగంగా జరిపించడంతో పాటుగా నాణ్యత లోపం లేకుండా చూడాలని సూచించారు. రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని నిత్యం పర్యవేక్షిస్తూ ఉంటాను. సిద్దపూర్ రిజర్వాయర్ నా ఆశయం,ఈ ప్రాంతంలోని 14,000 ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా సాగునీరు అందాలి. అనంతరం జాకోరా ఎత్తి పోతల పథకం నిర్మాణ పనులను మరియు వర్ని మండల కేంద్రంలోని నూతనంగా రూ. 10.70 కోట్లతో నిర్మిస్తున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.

# కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు మడమ తిప్పదు
# పేదల పక్షపాతి

మొదటి పేజీ తరువాయి...



సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయి. కామారెడ్డి నియోజకవర్గానికి 3028 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది త్వరలో 472 లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నాం. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి ఫామ్ హౌస్ లో పడుకొని ఇది చేయలేదు అది చేయలేదంటున్నారు. మీలా స్కాములు కమిషన్లు కబ్జాలు చేసి కుటుంబా అభివృద్ధి పార్టీ నాయకుల అభివృద్ధి కాకుండా పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం.

# కేసులో నాణ్యతైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలి

**బాధితులకు త్వరగా న్యాయం అందాలి.**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 15.** ప్రతి కేసులో నాణ్యతైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలనీ బాధితులకు త్వరగా న్యాయం అందాలనీ జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులపై అధికారులను ప్రశ్నించి కేసు ఫైళ్లను పరిశీలించారు. సైబర్ మోసాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ప్రజల ఆలోచన శక్తిని పెంచే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. గంజాయి, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు పెంచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే "బ్లాక్ స్పాట్స్" గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలనీ , మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విజిబుల్ పోలీసింగ్ కొనసాగించాలనీ పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్, జిల్లా లోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ హెచ్ ఓ లు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



## పుట్టినరోజు సందర్భంగా ఒక ప్రాణాన్ని కాపాడిన సాయి

**గర్భిణీ మహిళాకు రక్తదానం చేసిన సాయికుమార్ గౌడ్**

**జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు**

**బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్**

**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 15.** కామారెడ్డి పట్టణంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మానస అనే గర్భిణి మహిళకు అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం కాగా వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించగా ఒక్క ఫోన్ చేయగానే కాచాపూర్ గ్రామానికి చెందిన పాలమకుల సాయికుమార్ గౌడ్ నేను ఇస్తానని చెప్పి వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాయికుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ తన జన్మదినం రోజు ఒక బాబుకు జన్మనివ్వడానికి కారణమైనందుకు ఎంతో సంతోషంగా ఉంది అని మరియు ఇంత మంచి అవకాశం ఇచ్చిన రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ మరియు ముదాం శ్రీధర్ పటేల్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను మరియు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకులు రక్తదానం కు ముందుకు రావాలని కోరుతున్నాను అని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధి మ్యాన రాజు, బ్లడ్ సెంటర్ ప్రతినిధులు టెక్నీషియన్లుపాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**కామారెడ్డి ప్రజా జ్యోతి టౌన్ న్యూస్ మే 15:** కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్ హాజరుకాగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కే బాలరాజ్ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ అధ్యక్షతన ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ. ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని పగటిబందిగా అమలు చేయాలని కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనం ఇవ్వాలని అసంఘటిత రంగ కార్మికులను ప్రభుత్వం థర్డ్ సెక్షన్ గా కార్మికులు గుర్తించాలని సివిల్ సప్లై అమాలి ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు మున్సిపల్ కార్మికులకు ఇతర హమారీ కార్మికులకు మధ్యాహ్న భోజనం ఆశ అంగన్వాడి కార్మికులకు కనీస వేతనాలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని చాలీచాలని వేతనాలతో కాలం గడుస్తున్నానని నిత్యం ప్రజలకు సేవలు అందించే కార్మిక రంగాన్ని కేంద్ర ప్రభుత్వము ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టుబడి పెట్టి కార్మికులకు పని గంటలు పెంచడం జరుగుతుందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేని యెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా 20 తారీఖున సార్వత్రిక సమ్మెను వ్యాపారస్తులు ప్రజలు మేధావులు చిరు వ్యాపారులు విద్యావంతులు న్యాయవాదులు విద్యార్థి సంఘం నాయకులు మద్దతు ఇవ్వాలని కౌన్సిల్ సమావేశంలో కామారెడ్డి జిల్లా ప్రజలను వ్యాపరస్తులను షాపింగ్ మాల్స్ బట్టల షాపులను కిరాణా షాప్ లను




ఇతర వ్యాపారస్తులను ఆయిల్ మిల్స్ ను చిరు వ్యాపారులను విజ్ఞప్తి చేయడం జరిగింది అనంతరం కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ. ఎల్ దశరథ్ ఏఐటీయూసీ అధ్యక్షులు కార్యదర్శి పి బాలరాజు కే బాలరాజ్ మరియు కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్ జె ప్రవీణ్ ఎండి రఫీక్ టి శ్రీకాంత్ బీరయ్య నరసింహులు కే సాయిలు లక్ష్మీనరసింలు సంతోష్ డి రాజు డి నరసింహులు ఎం లక్ష్మణ్ నర్సింగరావు ఈ కార్యక్రమం ఈ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనడం జరిగింది



## ఉపాధ్యాయ శిక్షణ శిబిరం సందర్శించిన డైట్ ప్రిన్సిపాల్

**కామారెడ్డి ప్రజాజ్యోతి రూరల్ మే 15.** కామారెడ్డి మండలం గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా డైట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏ డిజిటల్ ఉపకరణం కాదని అన్నారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంచాలని, సామాజిక సర్దుబాటులు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు మారుతున్న కాలంతోపాటు అప్డేట్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండల విద్యాధికారి వై. ఎల్లయ్య, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డా. సుభాష్, డిఆర్పిలు ప్రసూన్, బాలరాజ్, రాజభైరయ్య, 8 మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 15** హైదరాబాద్ యూసుఫ్గూడలోని దుర్గాబాయి దేశముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో పలు డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ విషయాన్ని %ఖవీ=% జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ప్రమీల తెలిపారు. దరఖాస్తుదారులు ఈ నెల 19లోపు సంబంధిత పత్రాలను కామారెడ్డి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఘరానా దొంగల వేటలో శభాష్ పోలీస్





### రివార్డులు ఇచ్చిన సి పి సాయి చైతన్య
### అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

**ఆర్మూర్, మే 15 ఆర్ సి( ప్రజాజ్యోతి)** దొంగల నుండి స్వాధీన పరుచుకున్న సొత్తు మొత్తం 12.2 తులాల బంగారు ఆభరణాలు,రెండు బైకులు ఒక ట్రాక్టర్ స్వాధీనం) బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసును సేధించిన పోలీసులు కేసు యొక్క పూర్తి వివరములు కేసు యొక్క వివరములు ఏమనగా నిందితులు అయిన ఎ -1 శ్రీనివాస్ సాహెబ్ రావ్ పిటేవాడ్ ఏ మాధవ్ ఎ -2 గోరే కేశవ్ సురేశ్ ఏ శ్రీను ఎ -3 పుర్బాజీ బాలాజీ ఇర్లేవాడ్ ఎ -4 ఎలిశెట్టి శ్రీనివాస్ ఎ -5 రాజు అప్పారావ్ పిటేవాడ్, ఎ -6 విజయ్ ఎ -7 దండేవాడ్ బాబు అందరూ మహారాష్ట్ర కు చెందినవారు.వీరు గత కొన్ని రోజుల నుండి బ్రతుకు దెరువు రీత్యా నిర్మల్ జిల్లాలోని మంజులపూర్ గ్రామానికి వలస వచ్చి కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నారు. కూలిపని చేయగా వచ్చే డబ్బులు వారి ఖర్చులకు కుటుంబ పోషణకు సరిపోక దొంగతనాలకు అలవాటు పడి ఎ-1 యొక్క హీరో స్ప్లెండర్ బైకుపై మరియు ఎ -3 యొక్క బుల్లెట్ బైకుపై అలాగే దొంగిలించిన హోండా షైన్ బైకుపై తిరుగుతూ ఆటోలో వెనుకలా కూర్చున్న మహిళ లను టార్గెట్ చేసుకుని ఆటో వెనుకాలే వెళ్ళి వారి మెడలో గల బంగారు చైన్ లను తెంపుకుని పోతుంటారు.అలా వీరు ఆర్మూర్ ఏరియాలో రెండు, ముప్కాల్ లో ఒకటి, సారంగాపూర్ మండలం లో రెండు, భైంసా మండలం లో ఒకటి, మెట్ పల్లి లో ఒకటి, జక్రాన్ పల్లి మండలం లో ఒక దొంగతనం ప్రయత్నం చేసి, ట్రాక్టర్ దొంగతనం చేసినారు. వీరే చేసిన వరుస దొంగతనాల వలన పోలీసుల నిఘాఎక్కువై వీళ్ళు మహారాష్ట్ర లోని ఉమ్రి పారిపోయి మొబైల్ ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసుకుని అక్కడే ఉండి వీరు రెండు బైకులపై మళ్ళీ దొంగతనం చేయాడానికి ఆర్మూర్ వైపునకు వస్తుండగా ఆర్మూర్ మండలం లోని పెర్కిట్ బైపాస్ దగ్గర వాహనాల తనికి చేస్తున్న ఆర్మూర్ పోలీసులు వీరిని పట్టుకుని విచారించగా వీరు చేసిన దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది. ఎ -6 విజయ్ ఎ -7దండేవాడ్ బాబులు పరారీలో ఉన్నారు.ఇట్టి కేసు ధర్యాప్తులో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జే. వెంకటేశ్వర్ రెడ్డి ఎసిపి ఆర్మూర్ ఆద్వర్యం లో పి.సత్య నారాయణ,ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కే. శ్రీధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్,ఆర్మూర్ రూరల్, శ్రీ. వి.రజిని కాంత్, సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ముప్కాల్ పోలీస్ స్టేషన్ ఆర్మూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీ సిబ్బంది నేరస్తులను పట్టుకోవడంలో టీములుగా ఏర్పడి దొంగలనుపట్టుకునుటలో కృషి చేసినారు.

ఈ కార్యక్రమంలో పి.సాయి చైతన్య నిజామాబాద్ కమీషనర్ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలోజే.వెంకటేశ్వర్ రెడ్డి,ఎసిపి -ఆర్మూర్,పి.సత్య నారాయణ, ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్మూర్ కే. శ్రీధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్, ఆర్మూర్ రూరల్,వి.రజిని కాంత్, సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ముప్కాల్ పోలీస్ స్టేషన్ఆర్మూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీ సిబ్బందిపోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఫౌండేషన్

**బిబిపేట్ ప్రజాజ్యోతి మే 15.** ఎస్సార్ ఫౌండేషన్(సుభాష్ రెడ్డి) ద్వారా బుధవారం జనగామ గ్రామనికి చెందిన భ్యాగరి జ్యోతి వివాహానికి 25000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తల్లి తండ్రిని చిన్న వయసులోనే తన తల్లిదండ్రులు మృతి చెందడంతో తన ముగ్గురు చెల్లెళ్లకు తనే తల్లి తండ్రియై ముగ్గరి చెల్లెళ్ళ పెంచి పెద్ద చేసి చదివించి వివాహం జరిపించిన తరువాత చివరిగా జ్యోతి వివాహం చేసుకోవడం నేటి సమాజంలో పలువురికి ఆదర్శంగా ఈమె నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు, బిబిపేట మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కప్పిర రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, మాజి వార్డ్ మెంబర్ బోధస్ సాయికుమార్, అశోక్ గౌడ్, పాత ప్రవీణ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 15.** ఇందిరమ్మ ఇళ్ళు పేదోడికి వరం మాచారెడ్డి మండలం నడిమితండా గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ మరియు ముగ్గు పోయడం జరిగింది. గత పది సంవత్సరాలు కేసీఆర్ పాలకుల అసమర్ధత వల్ల నడిమి తండా కి ఒక్క డబుల్ బెడ్రూమ్ రాలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో నడిమితండా గ్రామానికి ,రేషన్ కార్డు,రైతుబందు,రుణమాఫీ,ఇంకా చాలా వరకు సంక్షేమ పథకాలు అందించారు.దీనికి నడిమి తండా గ్రామం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు షబ్బీర్ అలీ కి మరియు మండల అధ్యక్షులు నౌసిలల్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమం లో ఎంపీ ఓ, సురేందర్ రెడ్డి గ్రామ పంచాయితీ అధికారిని సుష్మ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాజు రాథోడ్ కారోబార్ భిక్కూ నరేష్ తదితరాలు పాల్గొన్నారు.